# పుణ్యక్షేత్ర సందర్శన ఎవరికి?

ధర్మమార్గంలో జీవనం చేసే వ్యక్తులు పుణ్యక్షేత్రాలు సందర్శిస్తే తప్పక మోక్షం వస్తుంది. ఆధర్మ మార్గం, అన్యాయ మార్గం, మోస మార్గం, హత్య, కుట్రల మార్గాలలో జీవించేవాళ్ళు పుణ్యకేత్రాలుకు వెళ్ళి అక్కడ దైవాన్ని సందర్శించినంత మాత్రాన అట్టి వార్కి ఆ దైవం తన ఆశీస్సులను ఎట్టి పరిస్థితిలోను యివ్వడు. అధర్మానికి దైవం తన ఆశీస్సులు ఎలా యిస్తాడు? అంచేతనే తిరుపతిలోని గర్భగుడి నుండి బయటకి వచ్చిన తదుపరి 'ధర్మాన్ని ఆచరించండి అదే మిమ్ములను కాపాడుతుంది' అని వ్రాయబడి ఉంటుంది. కొంతమంది పై పేర్కొన్న తప్పుడు మార్గాల్లో జీవిస్తూ దైవ ఆశీస్సులను ఆశిస్తూ దైవ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తుంటారు. కాని అది వారికి అడిఆశగానే మిగుల్తుంది. అయితే తాత్కాలికంగా సుఖ సంతోషాలు మాత్రం ఉంటాయి. అతదుపరి కాలం పండాక కర్మను తప్పించుకోలేరు. ఈ సృష్టిలో ప్రతీ పదానికి ఒక ధర్మం నియంత్రించబడినది. ఈ ధర్మ నియంత్రణ పాటిస్తే ధర్మదేవత అట్టివారి గృహంలో నివాసముంటుంది. అతిక్రమిస్తే అధర్మదేవత ఏదో ఒక రోజున ఆ గృహంలో పాదం మోపుతుంది. ఆనాటి నుండి ఆ వంశాలలో భయంకర జీవనాలు ఏర్పడును. గత కాలంలో సంపాదించుకొన్న కొండల్లాంటి సిరిసంపదలు మాయమయిపోతాయి. అందుచేతనే తాతగారు, ముత్తాగారు చేసిన పాపాలకు లేదా పాపపు సంపాదనకి వారి మునిమనువళ్ళ సైతం వడ్డీ చెల్లిస్తుంటారు.

ధర్మ మార్గంలో జీవనం చేసేవారు పుణ్యక్షేత్ర సందర్శణ చేస్తే మోక్షం సిద్ధిస్తుంది. యుగాలు గడిచిన ఈ సిద్దాంతం నిత్యనూతనం.